5 లో..




## బీర్ల ఫౌండేషన్ ద్వారా సహాయం

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 25 ఆగస్టు 2025 పేజీలు : 10



# అద్భుత దృశ్యాలను చూసి పర్యాటకులు పరవశం



26 గేట్ల ద్వారా కృష్ణమ్మ జల దృశ్యం

సాగర్ లో పర్యాటకుల సందడే సందడి

పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

హొయలు నదీ జలాల

మీదుగా లాంచి విహారయాత్ర



నాగార్జునసాగర్ లో భారీగా పర్యాటకుల కోలాహలం నెలకొంది,ఆదివారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో సాగర్ అద్భుత దృశ్యాలను చూసి పరవశం అవుతున్న పర్యాటకులు,రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు భారీగా తరలివచ్చారు,

# అక్రమ గోవుల పట్టివేత

**వలిగొండ ఆగస్టు 24 ప్రజా జ్యోతి**

అక్రమంగా తరలిస్తున్న 14 గోవులను వలిగొండ లో పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం అరూర్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన అశోక లేలాండ్ లారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా నుండి హైదరాబాదులోని కబేళాలకు ఈ గోవులను తరలిస్తున్నట్లు గుర్తించామని జోగా శివాజీని అరెస్టు చేసినట్లు ఎస్సై యుగేంధర్ గౌడ్ ఆదివారం విలేకరులకు తెలియజేశారు.




## నేడు నల్లగొండకు రానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదరం రాజనర్సింహ





2 లో..

# రాజకీయంగా పద్మశాలీలు ఎదిగితేనే న్యాయం

పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు అవకాశాలు ఇవ్వాలి

చేనేత వస్త్రాల అమ్మకానికిప్రభుత్వం, ప్రజలు సహకరించాలి

చేనేత వస్త్రాలకు, ముడి సరుకు జీఎస్టీ రద్దు చేయాలి

చేనేత కార్మికులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలి

అఖిల భారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్లా శివశంకర్ పిలుపు

2 లో..



## బుద్ధవనం సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**నాగార్జునసాగర్: ఆగస్టు 24 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ తల్లిదండ్రులతో కలిసి బుద్ధ వనం సందర్శించగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగింపజేసి బుద్ధవనం కండువాల తో సత్కరించారు.

# రాజకీయంగా పద్మశాలీలు ఎదిగితేనే న్యాయం జరుగుతుంది

## పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు అవకాశాలు ఇవ్వాలి

## చేనేత వస్త్రాల అమ్మకానికి ప్రభుత్వం, ప్రజలు సహకరించాలి

## చేనేత వస్త్రాలకు, ముడి సరుకు జీఎస్టీ రద్దు చేయాలి

## చేనేత కార్మికులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలి

## అఖిల భారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్లా శివశంకర్ పిలుపు






**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి) :**

పద్మశాలి కులస్తులకు అన్ని పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించాలని అఖిలభారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్లా శివశంకర్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నేతన్న యాత్ర పేరుతో చేనేత వస్త్రాలకు విస్తృత మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, అన్ని పార్టీలు రాజకీయంగా అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ పథకాలు మరిన్ని అందించాలనే ఉద్దేశంతో నేటి నుంచి నేతన్న యాత్రను చేపట్టారు. చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రాలలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదరాబాదులో బస్సులో బయలుదేరిన నేతల యాత్ర పుట్టపాక చేరుకుంది. పుట్టపాక గ్రామంలో నేతన్న యాత్ర కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. మహిళలు, పురుషులు పలు రకాల చేనేత వస్త్రాలను ధరించి ప్రదర్శనలు చేశారు. అనేక రకాల వస్త్రాలను చేనేత కళాకారులు తయారు చేస్తున్నారని ప్రజలు ప్రభుత్వం చేనేత వస్త్రాలను విస్తృతంగా కొనుగోలు చేసి చేనేత కళాకారులను ఆదుకోవాలని వక్తలు కోరారు. ప్రభుత్వం చేనేత కళాకారులకు ఇవ్వవలసిన అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు గడ్డం జగన్నాథం, చిలువేరు సునీత, కమర్థపు మురళి, రామచంద్రారావు, గుంటుక రూప, బొమ్మ ప్రవల్లిక, అవ్వారీ భాస్కర్, పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్, సామల విజయలక్ష్మి, చిక్కా వెంకటేశ్వర్లు, గజం పుష్పలత, గజం హనుమంతు, గజం సత్యనారాయణ, గజం వెంకటేశ్వర్లు, వర్కాల చంద్రశేఖర్, సురపల్లి వెంకటేశం పలువురు చేనేత సంఘ నాయకులు, కళాకారులు, మహిళలు పాల్గొన్నారు.

# నేడు నల్లగొండకు రానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదరం రాజనర్సింహ

## జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రూ.1కోటి 50లక్షలతో లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభం చేయుటకు

**నల్లగొండ ఆగస్టు 24(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర రోడ్లు అండ్ భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మరియు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా సోమవారం జిల్లా కేంద్రానికి రానున్నారు.ఉదయం ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి 10:30 గంటలకు నల్గొండలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్ కు చేరుకుంటారు.అక్కడి నుంచి జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు చేరుకుని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1 కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ సర్జరీ యూనిట్ ను మంత్రులు ప్రారంభిస్తారు.అనంతరం 11:15 మెడికల్ కళాశాలకు చేరుకొని కళాశాల విద్యార్థు లతో మాట్లాడుతారు..మెడికల్ కళాశాలలో కార్యక్రమం ముగిసిన అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.జిల్లా కేంద్ర ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ సర్జరీ యూనిట్ ప్రారంభోత్సవం, మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులతో జరిగే కార్యక్రమంలో మంత్రులతో పాటు ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రాలజీ హాస్పిటల్ చైర్మన్, పద్మ విభూషన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జివి.రావు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనున్నారు.

# అద్భుత దృశ్యాలను చూసి పర్యాటకులు పరవశం

## 26 గేట్ల ద్వారా కృష్ణమ్మ జల దృశ్యం

## సాగర్ లో పర్యాటకుల సందడే సందడి

## పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ హొయలు నదీ జలాల మీదుగా లాంచి విహారయాత్ర

**నాగార్జునసాగర్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ లో భారీగా పర్యాటకుల కోలాహలం నెలకొంది,ఆదివారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో సాగర్ అద్భుత దృశ్యాలను చూసి పరవశం అవుతున్న పర్యాటకులు,రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు భారీగా తరలివచ్చారు,కృష్ణమ్మ జలధార అద్భుత జరదృశ్యాలు చూసి తిలకిస్తూ పరవశమైన పర్యటన,ఈ నేపథ్యంలో సాగర్ పర్యాటక కేంద్రాలైన



ప్రాజెక్టు వ్యూ పాయింట్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత



ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం,కృష్ణానదిపై పర్యాటకశాఖ నిర్వహిస్తున్న,ప్రత్యేక లాంచి ప్రయాణం,శివాలయం మీదుగా జల విద్యుత్ కేంద్రం వరకు పర్యాటకుల సందడి నెలకొంది,న్యూ బ్రిడ్జి,మీదిగా ఎత్తిపోతల వాటర్ ఫాల్ చూసేందుకు పర్యాటకుల వాహనాలు బారులు తీరాయి,పర్యాటకులు వారి సెల్ ఫోన్ లల్లో కృష్ణమ్మ అద్భుత దృశ్యాలను సెల్ఫీలు దిగుతూ,ఆ చిత్రాలను మొబైల్ ఫోన్లలో బంధించారు,

### సాగర్ లో లాంచి ప్రయాణం ఓ అద్భుతం

పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ హొయలు.. నదీ జలాల మీదుగా వీచే చల్లని గాలులు.. నిశ్శబ్ద ప్రకృతిలో కొనసాగే లాంచీ ప్రయాణం అద్భుతంగా కొనసాగుతుంది పర్యాటకులకు ఇంతకన్నా ఇంకేమి కావాలి మానసిక ప్రశాంతతకు లాంచి ప్రయాణం ఒక అద్భుతం,తెలంగాణ పర్యాటక శాఖ నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో కృష్ణా నదిపై లాంచి ప్రయాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తుంది,ఈ లాంచి ప్రయాణాన్ని మేనేజర్ హరి నాయక్ అద్భుతంగా నిర్వహిస్తున్నారు,ఆదివారం కావడంతో పర్యాటకులు భారీగా తరలివచ్చారు ఈ నేపథ్యంలో కృష్ణ నదిపై పర్యాటకులు లాంచి ప్రయాణంలో అలరించారు,నాగార్జున కొండకు చుట్టూ కొండల నడుమ నదీ విహారం చూస్తూ పర్యాటకులు ఆనందంతో కేరింతలు కొడుతూ తిలకిస్తున్నారు,లాంచీ ప్రయాణం లో ఎన్నో మధురానుభూతులను మిగిల్చిందని పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నాగార్జున కొండకు వెళ్లే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని లాంచీ స్టేషన్ అధికారులు తెలిపారు.ప్రతీ పర్యాటకుడు లైఫ్ జాకెట్లు ధరించేలా చూస్తున్నామన్నారు.



# సిరికొండలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు......



**మోతె ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో అదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత ముత్యాలమ్మకి భక్తులు అర్చనలతో బోనాలను సమర్పించారు. ఉదయం నుంచే గ్రామం పండుగ వాతావరణంలో కళకళలాడింది. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు తలపై బోనాలతో ఊరేగుతూ ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. డప్పు మోగిస్తూ యువత నృత్యాలు చేస్తూ జాతర వాతావరణాన్ని తలపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి హాజరై ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని, గ్రామీణులు పెద్దఎత్తున పాల్గొనడం ఆనందకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కుప్పరాజు సతీష్, కృష్ణారెడ్డి, వెలుగు వీరన్న, బొర్రా మధుసూదన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో సవార్ లచ్చమ్మ పండుగకు నేడు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రానున్నారు

**మోతె ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి ):**



మోతె మండలంలోని సిరికొండ గ్రామంలో నేడు జరగనున్న సవార్ లచ్చమ్మ పండుగలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొననున్నట్లు మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే రాబోతున్నారని, భక్తులంతా పెద్ద ఎత్తున పాల్గొని పండుగను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గాయపడిన గీత కార్మికుడికి పరామర్శ.....

**తుంగతుర్తి, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన గూడ వెంకన్న ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాడు. దీంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ కార్మిక విభాగ నియోజకవర్గ అధ్యక్షులు గౌడ చర్ల సత్యనారాయణ గౌడ్ ఆదివారం మంచానికి పరిమితమైన గూడ వెంకన్నను పరామర్శించారు.వెంకన్న కుటుంబానికి అండగా ఉండి కల్లు గీత కార్మికుల కార్పొరేషన్ నుండి రావలిసిన ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మరియు ప్రమాద చికిత్సకు అయినా ఖర్చులను కూడ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు, పాల సంఘం చైర్మన్ ఎస్.కె యాకుబ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గడ్డం సోమేశ్,చింతకింది రామ్మూర్తి,తుప్పతురి వెంకన్న, పగిల్లా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేని రక్త పరీక్షా కేంద్రాలపై చర్యలు శూన్యం

### నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ఆరోగ్యశాఖ అధికారులు

### అర్హత లేని వారితో రక్త పరీక్షలు చేపిస్తున్న నిర్వాహకులు




**మునగాల ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలో రక్తపరీక్ష కేంద్రాల నిర్వహణ విచ్చలవిడిగా సాగుతోంది. మండల కేంద్రంలో ఉన్న ఐదు రక్త పరీక్ష కేంద్రాలలో అర్హతలేని వారితో రక్త పరీక్షలు జరిపిస్తున్న నిర్వాహకులు. అసలే విషయ జ్వరాలతో ప్రజలు బాధపడుతుంటే అర్హతలు లేకున్నా లాభలు నిర్వహిస్తూ దండిగా దండుకుంటున్న యజమా నులు. పక్క మండల ంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం చేస్తూ మునగాల మండల కేంద్రంలో రక్తపరీక్ష కేంద్రాన్ని నడుపుతూ ఏమీ తెలియని వ్యక్తిని ఉంచి రక్త పరీక్షలు నిర్వహిస్తున్న నిమ్మకనీరత్తినట్లు వ్యవహరిస్తున్న వైద్యశాఖ అధికారులు. వెంటనే ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని రక్త పరీక్ష కేం ద్రాలపై అధికారులు విచారణ జరపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# గంగదారి సుధీర్‌కుమార్‌కు ఘన సన్మానం

### సుధీర్ కుమార్ ను సన్మానిస్తున్న కుమ్మరి సంఘం నాయకులు

**ఆలేరు, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**

సామాజిక సేవలో విశేష కృషి చేసిన సామాజిక సేవ కార్యకర్త గంగదారి సుధీర్‌కుమార్ సోషల్ సామ్రాట్ అవార్డు పొందిన సందర్భంగా ఆదివారం ఆలేరు పట్టణంలో జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జివికపల్లి వెంకటేష్, యాదగిరిగుట్ట మండలం కుమ్మరి సంఘం అధ్యక్షుడు మొలుగు నరసింహ, నాయకులు సత్యం, సత్యనారాయణ తదితరులు సుధీర్‌కుమార్‌ను పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సామాజిక సేవలో నిరంతరంగా కృషి చేస్తున్న గంగదారి సుధీర్‌కుమార్ గారి సేవలు అందరికీ ఆదర్శం. ప్రజలకు అండగా నిలుస్తూ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు సమాజానికి అవసరం అని అభిప్రాయపడ్డారు. సుధీర్ కుమార్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం తనకు



గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవలో తన వంతు కృషి కొనసాగిస్తానని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

### సంఘం అభివృద్ధికై కృషి చేస్తా: గంజి వెంకటేశ్వర్లు

**వలిగొండ ఆగస్టు 24 ప్రజా జ్యోతి**



మండల కేంద్రంలో నూతన పద్మశాలి సంఘం పట్టణ కమిటీని ఆదివారం సాయిగణేష్ ఫంక్షన్ హాల్లో పద్మశాలి కులస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా సాయిని యాదగిరి, అధ్యక్షులుగా గంజి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు దొంత శ్యామ్ సుందర్, కందగట్ల వెంకటేశం. ప్రధాన కార్యదర్శి రచ్చ సంతోష్, కోశాధికారి నామాల జగన్మోహన్,సహాయ కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, సంస్కృతిక కార్యదర్శి యలగందుల లెనిన్, డైరెక్టర్లు పెండెం విగ్నేష్ , గంజి ఉపేందర్, గర్దాస్ మనోహర్, బడుగు లింగస్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కుల పెద్దలందరికీ కృతజ్ఞతలు జేస్తూ, నాకు ఇచ్చిన బాధ్యతను నిస్వార్థంగా, సమర్థవంతంగా నిర్వహిస్తానని వలిగొండ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ గంజి నారాయణ దొంత శంకరయ్య జెల్ల నరేందర్, ఐటిపాముల కుమార్, ఐటి పాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర, గంజి బాలనరసింహ, కూరపాటి భూమయ్య రాపోలు సుధాకర్, గుంటి రవీందర్, పున్న ఆంజనేయులు, బోడ కుమారు, మిర్యాల భాస్కరు, మిర్యాల వెంకటేశం, రాపోలు శ్రీను, వంగరి రమేష్ మిరియాల శీను మరియు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# మృతిచెందిన మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

### మధు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీత



ఆలేరు, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):ఆలేరు మండలం గోలనుకొండ గ్రామానికి చెందిన స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో పనిచేస్తున్ క్యాథరగల్ల మధుసూదన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మధు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతుని కుటుంబ సభ్యులను ఆదుకుని ధైర్యం చెప్పిన ఆమె, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మధుసూదన్ ఎంతో నిబద్ధతో విధులు నిర్వర్తించాడని, ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మల్లేష్, నాయకులు ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, పాండరీ, బాకీ శ్రీను, కొమ్మరాజుల అశోక్, తీరుపల్లి బాపురెడ్డి, ఎగమామిడి లక్ష్మారెడ్డి, బై రోజు శోభన్‌కుమార్, సొక్కం రవి, అని రెడ్డి బుచ్చిరెడ్డి, శ్రీపతి బిక్షపతి, బాకీ రాములు, ఆనంద్‌కుమార్, మాటూరి సత్తయ్య, మాటూరి రామచంద్రు, పంబాల ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

## అధ్యక్ష కార్యదర్శులుగా ధనియాకుల వెంకటేశ్వర్లు చెరుకుపల్లి నాగేశ్వరరావు



**పెన్ పహాడ్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దనియాకుల వెంకటేశ్వర్లు అన్నారు . ఆదివారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటీవల నూతనంగా ఏర్పడిన మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా వివిధ దినపత్రికలల్లో పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇల్లులు నిర్మించాలన్నారు. జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించుటకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇచ్చి ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ కల్పించి ఉచిత విద్యను అందించాలన్నారు. వివిధ సందర్భాలలో జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలు రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్నాయని, జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ఒగ్గు సోమయ్య , ఉపాధ్యక్షులు బెల్లంకొండ వీరస్వామి, కోశాధికారి నీలకంఠం జయరాం, సహాయ కార్యదర్శి మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శి షేక్ సయ్యద్, గౌరవ సలహాదారులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, నల్లగంతుల సైదులు, కోడిదల రాజబాబు,కీర్తి యలమంచయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాలకూరి రవి, తుమ్మ కొమ్మ సంజయ్, గంగారపు హరికృష్ణ, నన్నెపంగ నవీన్, కట్టెల విజయ్ కుమార్, కత్తి ఉపేందర్, మామిడి సైదులు, నీలకంఠం సైదులు, గుమ్మిడెల్లి సాగర్ రెడ్డి, సుంకరబోయిన సతీష్, మచ్చ మహేష్, తథితరులు పాల్గొన్నారు.

# పాత జనగాం హైవే వెంటనే మరమ్మత్తులు చేయాలి: సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్

## పాత రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు



**ఆలేరు, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**

ఆలేరు నుండి గుండ్లగూడెం మీదుగా పెంబర్తి రైల్వే గేట్ వరకు వెళ్లే పాత జనగాం హైవే గుంతలమయమై నాలుగు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోనిపటేల్ గూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో, సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆయన రోడ్డు పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రహదారికి ప్రత్యమాయంగా నూతన రోడ్డు వినియోగించడంతో ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై వందలాది మంది ప్రతిరోజూ ప్రయాణించే స్థితిలో లేదు. ఆలేరు, గుండ్లగూడెం, శివలాల్ తండా, పటేల్ గూడెం, శ్రీనివాసపురం, పెంబర్తి గ్రామాల ప్రజలు ప్రతిరోజూ ఆలేరుకు చిన్న చిన్న అవసరాల కోసం కూడా ఈ రహదారినే ఉపయోగించాల్సి వస్తోంది. అలాగే హైదరాబాదుకు పనుల నిమిత్తం వెళ్ళేవారు కూడా ఈ రోడ్డు పై ప్రయాణించాలంటే నరకం అనుభవిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, విడిగొండ వాలి, గ్యార భాస్కర్, కొండం సుధాకర్ రెడ్డి, బండ శ్రీనివాసులు, కేతావత్ లాలు, నర్సయ్య, శ్రీహరి, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్నా పెన్షన్ కు నోచుకోని వితంతులు....

### న్యాయం చేయాలంటూ సోషల్ మీడియా ద్వారా రుద్రోజ్ వినతి......

**రాజాపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పారుపల్లి గ్రామంలో భర్తలను కోల్పోయిన వితంతువులు పదిమందికి పైగా ఉన్నా వీరికి భర్తల నుండి సంక్రమించిన వికలాంగుల పెన్షన్ లేక ఆసరా పెన్షన్, వృద్ధాప్య పెన్షన్ మంజూరి కాలేదని న్యాయం చేయాలని రుద్రోజు శివలింగం చారి సోషల్ మీడియా ద్వారా కోరారు. దినదిన గండంగా బతుకుతున్న వీరిని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని, ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యే ఎంపీలు అధికారులైన కలెక్టర్, తహసిల్దార్ లు స్పందించి వీరికి కనీసం ఆసరా పెన్షన్ నైన ఇప్పించగలరని కోరారు. చాలామంది అనాధలుగా అభాగ్యులుగా జీవనం వెళ్లదీస్తున్నారని అధికారులైన ప్రజాప్రతినిధులైన దయార్థ హృదయంతో అనాధలుగా మిగిలిపోయిన వితంతువులను ఆదుకోవాలని ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్ ఇప్పిస్తారని కోరుకుంటునన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి

**రాజాపేట, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలంలోని పలువురి మృతుల కుటుంబాలను ఆదివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శించారు. రాజాపేట మండల కేంద్రంలో సాక్షి రిపోర్టర్ బిర్రు బాలకిషన్ తల్లి అనసూయ మరణించగా పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట రాజాపేట మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, బాల సొసైటీ చైర్మన్, టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్, గుంటి కృష్ణ, గోపాల్, నరేందర్, గోపి రెడ్డి, మొలుగు సోమలింగం, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## హైకోర్టును ఆశ్రయించిన గురుకులాల టెండర్ దారులు.....

### న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్

**రాజాపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల టెండర్దారులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన రాజపేటలో విలేకరులకు వివరాలు చెబుతూ హైకోర్టును ఆశ్రయించినట్లు సంబంధిత కాగితాలను మీడియాకు అందజేశారు. పాఠశాలలు, వసతి గృహాల కోసం సరుకులు (అన్నపదార్థాలు, కూరగాయలు, పండ్లు, మటన్, చికెన్ మొదలై నవి) కొనుగోలు చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన కొత్త మార్గదర్శకాల (జి.ఓ.ఎం. ఎస్.నెం.17, 08.07.2025)పై హైకోర్టులో పిటిషన్ దాఖలైందన్నారు. పిటిషనర్ వాదన ప్రకారం, టెండర్లను పోటీ బిడ్డింగ్ లేకుండా లాటరీ విధానంలో కేటాయించడం వల్ల చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం లేకుండా, పెద్ద ఆర్థిక స్థోమత కలిగిన కాంట్రాక్టర్లకు మాత్రమే లాభం కలుగుతోందని తెలిపారు. అలాగే ఎంఇడీలు ఎక్కువగా నిర్ణయించడం, ఏకరీతి లేకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19, విచారణ అనంతరం, ప్రభుత్వానికి కౌంటర్ సమాధానం ఇవ్వడానికి హైకోర్టు సమయం ఇస్తూ కేసును ఆగస్టు 28, 2025కి వాయిదా వేసిందని తమకు తప్పకుండా న్యాయం జరుగుతుందని అవసరమైతే స్టే రానుందని నాళ్ళ శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాదిత కుటుంబానికి జెల్లా పరమేష్ బృందం ఆర్థిక సాయం

**రాజాపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మొగులుగాని ఈశ్వరమ్మ అనే నిరుపేద గౌడ కులానికి చెందిన మహిళ మరణించగా ఆ కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది ఉప్పలయ్య ,జెల్లా వెంకటయ్య ,శ్రీను, మచ్చేందర్, బిక్షపతి , రంగ బాల నర్సు తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట లో మట్టి వినాయకుల పంపిణీ ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు.

యాదగిరిగుట్ట, జూలై 24 (ప్రజా జ్యోతి)ఆధ్యాత్మిక కార్యక్రమాలను పెంపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణ లో తన వంతు బాధ్యతలను నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఐవిఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక చైర్మన్, కైలాసపురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట లో మట్టి వినాయకుల పంపిణీప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఐవిఫ్ ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో తయారు చేయ బడిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసిన సందర్భంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి గ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణమును కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పులిగిళ్ళ శివ నాగేందర్ ,లంకలపల్లి శ్రీనివాస్,చందా సాయిబాబా, బెజగం శివ కుమార్,వై. మోహన్,యూ. నర్సింహులు,వి. లక్ష్మయ్య తో పాటు నాయకులు శ్రీరామ్ మూర్తి గౌడ్,భరత్ గౌడ్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.వంగపల్లి అంజయ్య స్వామి గత రెండు మూడు దశాబ్దాల కాలంగా చేస్తున్న కార్యక్రమాలను ఎంపీ అభినందిచారు.



# ఆలేరు మీద పక్షపాతం చూపిస్తున్న ఎమ్మెల్యే: అఖిలపక్ష కమిటీ

**ఆలేరు, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**



ఆలేరు పట్టణ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే పక్షపాతం చూపుతున్నారని అఖిలపక్ష కమిటీ ఆరోపించింది. స్థానిక సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే పక్షపాత వైఖరిని నిరసిస్తూ ఆదివారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో అఖిలపక్ష కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మాట్లాడిన నాయకులు ఆలేరు పట్టణంలో మున్సిపల్ బిల్డింగ్ మరియు మున్సిపల్ మడిగెలు కూల్చి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా కొత్త నిర్మాణం చేపట్టలేదు. ఇదే సమయంలో యాదగిరిగుట్టలో మూడు కోట్ల రూపాయలతో మున్సిపల్ బిల్డింగ్‌ను ఎమ్మెల్యే గారు ఇటీవల ప్రారంభించడం ఆలేరు ప్రజల పట్ల వివక్షతకు నిదర్శనం అని విమర్శించారు. ఆలేరు అసెంబ్లీ కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరగాల్సిన అధికారిక కార్యక్రమాలను యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే నివాసం వద్ద నిర్వహించడం సరికాదని, ఇకపై అన్ని అధికారిక కార్యక్రమాలు ఆలేరు క్యాంప్ ఆఫీస్‌లోనే జరగాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రజల ఆకాంక్ష ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే కాలయాపన చేస్తున్నారని పేర్కొంటూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గారు అధికారంలోకి వస్తే వంద రోజుల్లోపు ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికీ అధికారిక ప్రకటన రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలసి అధికారిక ప్రకటన చేయించాలి అని తీర్మానించారు. ఆలేరు పట్టణ ప్రజల సౌకర్యం కోసం వెంటనే మున్సిపల్ బిల్డింగ్, మున్సిపల్ మడిగెలు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపును వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, నంద గంగేష్, బాంబే రవి, కామెడీ గారి అశోక్, సముద్రాల సత్యం, ఎక్కిరి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రాజపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

రాజపేట మండల జర్నలిస్టు బీర్రు బాలకిషన్ తల్లి అనసూయ మృతి చెందగా ఆదివారం సాయంత్రం జరిగిన అంతిమయాత్రలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. మృతదేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పల్లె శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం



**ఆలేరు, ఆగస్టు 24(ప్రజా జ్యోతి)**

:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన పల్లె శ్రీనివాస్ గౌడ్ ను అభినందిస్తూ ఆలేరు మండలం మత్తపురి గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దంతూరి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మన మంతపురి గౌడల కుటుంబానికి చెందిన పల్లె శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ఈ సన్మాన కార్యక్రమంలో పల్లె రాజాలు, అయిలి ఆంజనేయులు, లోడే రాములు, కళ్లెం రామనర్సయ్య, పి. రాములు, ఎం. నర్సయ్య, రవి, దశరథ్, చి. రాములు, కాటం, నోముల చందు, అయిలి శ్రీను, సిద్దులు, మధు, లింగం, సంతోష్, శ్రీను, గౌడ శ్రీకాంత్ తదితర కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ద్వారా సహాయం

ఆలేరు, ఆగస్టు 24(ప్రజా జ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆలేరు పట్టణంలోని మూడు, ఏడు, ఐదవ వార్డులకు చెందిన దంతూరి శ్రీనివాస్ రెడ్డి, గుజ్జ యాదగిరి, దండుగుల యాదగిరి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎమ్మే ఏజాజ్ పరామర్శించారు. వారి కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండడం, మృతుల కుటుంబాలకు భరోసా ఇవ్వడం బీర్ల ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు.

## అక్రమ నిర్మాణాలకు అండ

**మెండుగా ఉన్నత అధికారి అండదండలు**

**మూడు పూవులు ఆరు కాయలుగా సంపాదన**

**ప్రభుత్వానికి ఆదాయానికి గండి.. పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**

**చౌటుప్పల్ ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి )**

గ్రామల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా గ్రామపంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాతే నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలి. అయితే దానికి భిన్నంగా చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలలో అనుమతులు లేకుండానే యధేచ్చగా నిర్మాణాలు సాగుతున్నాయి. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అండదండలతో పంచాయతీ కార్యదర్శి సహకారంతో అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**– యదేచ్చగా ఫంక్షన్ హాల్ అక్రమ నిర్మాణం**

చౌటుప్పల్ మండలంలోని ఎల్లగిరి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండానే ఫంక్షన్ హాల్ అక్రమ నిర్మాణం యదేచ్చగా కొనసాగుతుంది. గ్రామ శివారులో హెచ్ పి పెట్రోల్ బాంక్ సమీపంల కొద్ది నెలలుగా ఫంక్షన్ హాల్ నిర్మాణపనులు కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని నాలా కన్వెన్షన్ చేసుకుని, గ్రామపంచాయతీ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ను పొందిన తదుపరి ఎలాంటి కట్టడాలైన చేపట్టాల్సి ఉంది.కానీ అవేవి తనకు పట్టనట్లు నిర్మాణదారులు యదేచ్చగా ఫంక్షన్ హాల్ నిర్మాణంను చేపడుతున్నారు.

**– మెండుగా ఉన్నత అధికారుల అండదండలు**

అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు తమకేమి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. గ్రామ స్థాయిలో అన్ని చూడాల్సిన ఆ అధికారికి అట్టి అక్రమ నిర్మాణం తెలియదా, కనిపించడం లేదా అనేది విడ్డూరంగా ఉంది.కాకపోతే చూసి చూడనట్లు వ్యవహరించడం వెనక గట్టి మతలబు ఏమైనా ఉందేమోనని అనుమానాలు సైతంగ్రామంలో వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేయాల్సిన గ్రామ స్థాయి అధికారి అదేమీ చేయకపోవడంతో పనులునిరాటంకంగా కొనసాగుతున్నాయి. క్షేత్ర స్థాయిలో బాధ్యత వహించాల్సిన సదరు అధికారి చూసి ఉన్నట్లు వ్యవహరిస్తూ, ఉన్నతాధికారుల దృష్టికి ఈ వ్యవహారం తీసుకెళ్లకపోవడం గమనార్హం.



## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న విద్యుత్ శాఖ యంత్రాంగం

**అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భీంపాక సైదులు**

**నార్కట్ పల్లి, ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి):**

ఒక వైపు పచ్చదనం పేరుతో మొక్కలను పెంచడం కోసం ప్రభుత్వాలు లక్షల్లో కోట్లల్లో వ్యయం చేసి మొక్కలు నాటుతుంటే అదేమీ పట్టనట్టుగా విద్యుత్ అధికారులు ఒక ప్రణాళిక లేకుండా ఒక ముందు చూపు లేకుండా రోడ్డుకు చెట్ల పక్కనే విద్యుత్



స్థంబాలు నాటి నేడు జనరల్ కటింగ్ పేరుతో ఏపుగా పెరిగిన మొక్కలని నరికి వేయడం ప్రజాధనాన్ని దుర్వినియం చేయటమేనని అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాప



అధ్యక్షులు సామాజిక ఉద్యమకారుడు భీంపాక సైదులు సైదులు అన్నారు. ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమ్మనబోల్ రోడ్లో మాధ యడవెల్లి నుంచి పోతినేనిపల్లి స్టేజి వరకు విద్యుత్ అధికారులు చెట్ల కొమ్మలను కాకుండా మొదలు వరకు నరికివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చెపడుతున్న విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం మాత్రం చెట్లు నరకడానికి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికేనా పర్యావరణ కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థి ఉన్నత చదువులకు చైర్మన్ తడక రమేష్ లాప్టాప్ అందజేత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)**



ఆర్థిక భారంతో ఒక పేద విద్యార్థి ఉన్నత చదువులకు ఆటంకం ఏర్పడావద్దని పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ సేవాభావం చాటారు.భువనగిరి పట్టణనికి చెందిన సిరికొండా భువన కృతి తండ్రి కిరణ్ కుమార్ ఇంటర్మీడియట్ లో 1000/956 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఉన్నత చదువులు కొనసాగిస్తుంది. వారి కుటుంబ%శీ% ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా తరుణంలో బింగి బిక్షపతి గమనించి విద్యార్థినికి ఉన్నత చదువులకు గాను పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ కు చెప్పడంతో వెంటనే స్పందించి 46,000 విలువగల లాప్టాప్ను విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ నాయకులు టిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



**హాలియా,ఆగస్టు24(ప్రజా జ్యోతి) :**

గీత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కే.రఘు అన్నారు.ఆదివారం హాలియాలో గీత కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మిక సొసైటీ భూమిలో ఏర్పాటుచేసిన ఖర్జూర చెట్ల ద్వారా వచ్చే సంవత్సరం కల్లును అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.అనంతరం సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వానుగుండ్ల సైదులు గౌడ్,కార్యదర్శి బల్మూరు శ్రీశైలం గౌడ్,డైరెక్టర్ పానుగండ్ల వెంకన్న గౌడ్,కాకునూరి చిన నారాయణ గౌడ్,కొమ్మనబోయిన శేఖర్, చింతపల్లి వెంకటయ్య గౌడ్, లింగాల రాంబాబు గౌడ్ పలువురు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## 26వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఆలేరు విద్యార్థుల ఘన విజయం

**గెలుపొందిన విద్యార్థులతో కోచ్ లు**

**ఆలేరు, ఆగస్టు 24(ప్రజా జ్యోతి):**

హైదరాబాద్‌జీడిమెట్ల సూరారం (ఐడీఏ)లోని వీఐపీ ఫంక్షన్ హాల్లో జరిగిన 26వ జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే, తాయ్‌క్వాండో ఛాంపియన్‌షిప్%-%2025లో ఆలేరు విద్యార్థులు ఘనంగా విజయం సాధించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఆలేరు ఆలేరు నుండి ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులు అనేక రంగాలలో విజయాలు సొంతంగా చేసుకున్నారు. స్పారింగ్ విభాగంలో సి.సంజయ్ స్వర్ణ పతకం, కటాస్ విభాగంలో బి.సజ్జన్‌కుమార్ స్వర్ణ పతకం, ధనుష్ స్వర్ణ పతకం సాధించగా,శరత్ చంద్ర రజత



పతకం,సమ్రాట్ రజత పతకం,ఉజ్వల్ రజత పతకం సాధించారు. విద్యార్థుల విజయాల వెనుక మాస్టర్ డి.శ్రీను, గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ కృషి విశేషమని, శిక్షణలో వారు అందించిన మార్గదర్శకత్వం వల్లే విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించగలిగారని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

### ఘనంగా పెద్దమ్మ బోనాల పండుగ

నార్కట్ పల్లి, ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి): యాదవుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ, ముత్యాల బోనాల పండుగల సందర్భంగా ఆదివారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెనిగా కనకయ్య యాదవ్, బిక్షం, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ దూదిమెట్ల గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలు

## శివారు ప్రాంతాలు విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

శివారు ప్రాంతాలు,విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి దశల వారీగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డు స్నేహ నగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డితో కలిసి పర్యటించి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో శివారు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షం నీరు ఖాళీ స్థలాలలో నిలిచి దోమలు వస్తుండటంతో, పిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని,తాత్కాలికంగా నీరు నిలువకుండా ఇరిగేషన్ వారితో మాట్లాడి



సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తానని తెలిపారు.ఖాళీ స్థలం యజమానులకు సమాచారం ఇచ్చి నీళ్లు నిలువ ఉండకుండా శుభ్రం చేసుకోవాలని తెలిపారు.స్నేహ నగర్ కాలనీ వాసుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ పద్మ,నాయకులు పంతంగి దశరథ,గోదాల రంగారెడ్డి,మల్లేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ రివార్డు గ్రహీత ఎస్సై ఎం.ఐలయ్యను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, కన్నెబోయిన వెంకట భిక్షం

**నాగారం ఆగస్టు 24 ప్రజా జ్యోతి.**

ఉత్తమ రివార్డు గ్రహీత నాగారం ఎస్సై ఎం.ఐలయ్యను శాలువా కప్పి, పూలతో ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, కన్నెబోయిన వెంకట భిక్షం. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఎస్సై ఎం.ఐలయ్యను మన మందరం సన్మానించడం మన భాగ్యం అని తెలుపుతూ విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, ప్రజల పట్ల చూపిన సేవా భావం, నిజంగా అభినందనీయమైనదని అన్నారు. ఇలాంటి అధికారులు ఉండటం వల్లే సమాజంలో శాంతిభద్రతలు స్థిరంగా ఉన్నాయని ఎస్ఐ ఎం. ఐలయ్య రివార్డు మన ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు. ప్రజలకు అండగా నిలుస్తూ చట్టాన్ని కాపాడటంలో చూపిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసే అధికారులే సమాజానికి ఆదర్శమని అన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ చట్టాన్ని కాపాడటంలో చూపిన కృషి చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఎస్సై ఎం.ఐలయ్య ప్రజల ఆదరణ పొందుతూ మరింత ఉన్నత స్థానాలు చేరాలని మా కాంగ్రెస్ పార్టీ తరఫున



ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్మకంటి సోమన్న, చిత్తలూరి వెంకన్న,గద్దల సైదులు, కొండ మల్లేష్, వడ్లకొండ వేణు, చిప్పలపల్లి సోమయ్య, అనంతుల వెంకటయ్య, చిప్పలపల్లి అంజయ్య, జేరిపోతుల సంపత్, బుక్క శ్రీను, గైగుల్ల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ..ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

### – ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మినరల్ వాటర్ ప్రారంభించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే బీర్ల





**గుండాల ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటులో ఈ ప్రాంత సమస్యల గురించి ప్రతినిత్యం గళం వినిపిస్తున్నాను అని అన్నారు తెలంగాణ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అన్ని రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు తెలంగాణలో యూరియా కొరత ఉన్నది దానిపై ప్రియాంక గాంధీతో ధర్నా చేయించి కేంద్రంతో మాట్లాడి 50,000 మెట్రిక్ కన్నుల యూరియాను తెలంగాణకు అందించామని అన్నారు ముఖ్యంగా ఈ ప్రాంతాలను పట్టిపీడిస్తున్న దేవాదుల కాలువ నీటి సమస్యను సంబంధిత ఇంజనీర్లతో మాట్లాడి నవాబుపేట రిజర్వర్లకు నీళ్లు అందించి ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మనోహర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ డాక్టర్ హేమావతి మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడినే పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం.

**నడిగూడెం, ఆగస్టు 24 ,ప్రజా జ్యోతి:**



వినాయక చవితి పండుగ రోజున మనం కేవలం మట్టి వినాయకుడినే పెట్టి పూజించాలని నడిగూడెం మండలం బృందావనపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ జనార్ధన్ గౌడ్,కోరారు.ఆదివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మట్టిలోంచే సకల ప్రాణులు, సంపదలు వచ్చాయని మనం చాలాసార్లు చెప్పుకున్నాం.అది ఒక కారణమైనా మట్టి వినాయకుని చేయాలంటే చెరువుల నుంచి బంకమట్టిని సేకరించాలి.ఇంటికో గంపెడు మట్టి చెరువులో తీయడంవల్ల అందరూ తమకు తెలియకుండానే తలో చెయ్యివేసి చెరువుల్లో పూడిక తీసినట్టవుతుందని చెరువుల్ని ఇలా అందరం కలిసి బాగు చేసినట్టవుతుందని అన్నారు.ఇదీ ఒక కారణమైనా అసలు కారణం మరొకటి ఉంది.అసలు వినాయకుడు పుట్టింది పార్వతీదేవి మేని నలుగు మట్టి నుంచే కదా,అందుకే ఆయన విగ్రహాన్ని మట్టితోనే చేయాలి, మట్టి వినాయకునే పూజించాలి అప్పుడే మనకు భక్తి, ముక్తి, శక్తి కలుగుతుంది.

మట్టి వినాయకుడిని పూజించడం అంటే మన ప్రకృతిని పూజించడంతో సమానం. లభిస్తోందని అలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకుని మట్టి వినాయకుడినే పూజించాలన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల సాధనకై ఉద్యమిస్తాం: రావెళ్ల.

**నడిగూడెం ,ఆగస్టు 24, ప్రజా జ్యోతి:**

రిటైర్డ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీతో కలిసి ఉద్యమ కార్యాచరణ రూపొందించి ఉద్యమిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య తెలిపారు.ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా పి.ఆర్. సి.అమలు చేయలేదని, ఇప్పటికీ ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని, విశ్రాంత ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశానికి అతిథులుగా హాజరైన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తమ సంఘం రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో రిటైర్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు మాట్లాడుతూ తమ సంఘం విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం మాత్రమే కాక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతుందని వివరించారు.అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖకు 2025u 28 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బండారు నాగేశ్వరరావు, అధ్యక్షులుగా ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శిగా ఎల్ బాలాజీ, కోశాధికారిగా ఎండి ఇబ్రహీం,అసోసియేట్ అధ్యక్షులుగా అలుగుబల్లి అప్పా రెడ్డి, ఉపాధ్యక్షులుగా తూము వెంకటేశ్వరరావు, చిలకల స్వరాజ్యం, జాయింట్ సెక్రెటరీగా వేపూరి రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దున్న అంజయ్య, ప్రచార కార్యదర్శిగా గుండు అనంత రాములు, జిల్లా కౌన్సిలర్ లుగా రాంపల్లి వెంకటేశ్వర్లు, పందిటి విజయమ్మ, మామిడి నరసింహారావు ఎన్నికైనారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి వ్యవహరించారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కే విద్యాసాగర్ రావు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు గడ్డం నరసయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం మునగాల మండల శాఖ అధ్యక్షులు శాఖమూరి అప్పారావు, కార్యదర్శి కే వెంకటమ్మ, డి మేరమ్మ, డి పద్మ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్ లు ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**గుండాల ఆగస్టు 24 (ప్రజా జ్యోతి) :**

గుండాల మండల పరిధిలోని అంబాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్లాబులను ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులందరూ సకాలంలో ఇండ్లను పూర్తి చేసుకోవాలని గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను విస్మరించిందని స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు పేద ప్రజల ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే వ్యవహరిస్తుందని ఉన్నారు. లబ్ధిదారులలో ఒకరైన జోగు రమేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నిసార్లు ఇల్లు కట్టుకుంటామని అర్జీపెట్టిన స్పందించిన వారే కరువయ్యారని పేద ప్రజల మేలుకోరేది ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని నాకు ఇల్లు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జిగ భాష, దేవనబోయిన ఐలయ్య,బద్దం సత్తిరెడ్డి,ఐలసత్తయ్య,లోడే మధు,రామ్ పాక చైతన్య,చింత శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు మండలాన్నిరెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఎంపీ , ఎమ్మెల్యే లకు వినతి

గుండాల అగష్టు 24 ( ప్రజా జ్యోతి ): మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఆదివారం నాడు ఈ మేరకు గుండాల మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య లకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేకపోవడం వల్ల జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్లాలంటే పేద మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రస్తుతం (యాదాద్రి భువనగిరి జిల్లా ) లో అంతంత్య వెనుకబడిన మండలంలో ఉందన్నారు. నాడు రామన్నపేట నేడు తుంగతుర్తి నియోజకవర్గాలలో పెద్ద మండలమైన మోత్కూరు పేరు గొప్ప ఊరు దిబ్బగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.. గుండాల మండలం కొమ్మాయిపల్లి అడ్డగూడూరు మండలం లోని లక్ష్మీదేవి కాల్వ గ్రామాల ప్రజలు రెవెన్యూ డివిజన్ లో ఏదైనా పని నిమిత్తం వెళ్లాలంటే సుమారు 70 కిలోమీటర్ల దూరం వెళ్ళవల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చేశారు. 5 మండలాలకు ఒక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకోవచ్చని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కొన్ని ప్రాంతాలలో రెవిన్యూ డివిజన్ లను చేసిందని... ఆదిశగా గుండాల, ఆత్మకూరు (ఎం) అడ్డ గూడూరు మోటకొండూరు, మండలాలకు అనుసంధానంగా ఉన్న మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయ వల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ రెవెన్యూ డివిజన్ పై ఎంపీ ఎమ్మెల్యేలకు ఇచ్చిన వినతి పై వారు సానుకూలంగా స్పందించి రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, శివార్ల శ్రీనివాస్ యాదవ్ , ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



# వియత్నాం లో అత్యుత్తమ ఎండిఆర్ టి అవార్డు అందుకున్న మిర్యాలగూడ వాసి ఉటుకూరి శ్రీనివాస్

మిర్యాలగూడ, ఆగస్టు 24,( ప్రజాజ్యోతి ):




మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఉటుకూరు శ్రీనివాస్ భారతదేశపు ప్రముఖ ఇన్సూరెన్స్ సంస్థ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ద్వారా అంతర్జాతీయ ఎం ఆర్ డి టి ( మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ ) అవార్డు అందుకున్నారు. ఈనెల 21న వియత్నాంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ సి డి వో లు రాకేష్ శర్మ, అమిద్దే వే లు ఈ అవార్డును అందజేశారు. మిర్యాలగూడ బ్రాంచ్ లో పనిచేస్తూ శ్రీనివాస్ టార్గెట్ ను పూర్తి చేయటంలో అందరికంటే ముందు వరుసలో నిలవడంతో శ్రీనివాస్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న శ్రీనివాసును మిర్యాలగూడ చెందిన ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాన్ని సాధిస్తూ ముందు ముందు మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్ కె ఎల్ కె డిగ్రీ కళాశాలలో 2007- 2010 విద్యా సంవత్సరంలో బీకాం,బీఏ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు.ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు.స్నేహితులంతా ఒక చోట చేరి సందడి చేశారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అంగిరేకుల నాగార్జున రాజశ్రీ దంపతులను,అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు.ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆర్ కెఎల్ కె డిగ్రీ కళాశాల పునాది వేసిందన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు వెంకటేశ్వర్లు ,కృష్ణమూర్తి, మధు,విజయలక్ష్మి, సమీనా, విద్యార్థులు శివ,గౌస్,జానీ,శ్రీను,కమల్, భగత్,రాము,,శ్రీనివాసరెడ్డి, అశోక్,గౌతమి,స్వాతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుని మృతి

హాలియా,ఆగస్టు24(ప్రజా జ్యోతి)



అనుముల మండల పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి సురేందర్ రెడ్డి (66)చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.సురేందర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం బ్రెయిన్ ట్యూమర్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.సురేందర్ రెడ్డి మృతి పట్ల మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

## బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

-విద్యార్థి సంఘ ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్



మునగాల ఆగస్టు 24 ప్రజా జ్యోతి):- ఇందిరా పార్క్ వేదికగా నేడు జరగబోయే బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని , స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ ఉద్యమం ఆగదు అని, పోరాటాలతోనే హక్కులు డిమాండ్లు సాధించుకోగలుగుతామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం విడాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా చొరవ చూపాలని లేనిపక్షంలో 42 శాతం రిజర్వేషన్లు సాధన కోసం దేనికైనా వెనకాడ మని హెచ్చరించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి :- ఎస్.ఐ సురేష్



నిడమనూరు,ఆగస్టు24 (ప్రజాజ్యోతి) :నిడమనూరు మండల పరిధిలోని గల గ్రామాల్లో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా నిర్వహించుకోవాలని నిడమనూరు ఎస్ఐ సురేష్ అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసుకునే ప్రతి విగ్రహానికి పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నిడమనూరు ఎస్ఐ సురేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారిగా ప్రతి విగ్రహానికి ఒక నెంబర్ ఉంటుందని ఆ నెంబర్ ఆధారంగా నిమజ్జనం సమయంలో పోలీసుల వారికి విషయాన్ని తెలిపి నిమజ్జనం చేసుకోవాలి. గ్రామాల్లో ఉండే వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఏ రోజుకు ఆ రోజు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలి. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పటిష్ట భద్రత చేపడతారు. శబ్ద కాలుష్యం కలిగించే డిజే లకు పర్మిషన్ లేదని, ఎవరైనా శబ్ద కాలుష్యం కలిగించే డిజే లను పెట్టుకున్నట్లయితే వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడును.ఘర్షణలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు చేపట్టుకోవాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విగ్రహాల కమిటి సభ్యులు,పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు

సూర్యాపేట టౌన్,ఆగస్టు 24(ప్రజాజ్యోతి):ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు పెరిగిపోతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ డిమాండ్ చేశారు. ఆదివారం సీతారాంపురంలోని25వ వార్డులో జరిగినసిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను విచ్చల విడిగా తువ్వినారని వాటిపై వెంటనే సిసి రోడ్లు నిర్మించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం వార్డుల విభజన శాస్త్రీయ పద్ధతులలో ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే వార్డులను శాస్త్రీయ పద్ధతులలో ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం గాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. షేక్ సైదులు అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్, మామిడి పుల్లయ్య, కప్పల సత్యం, భాగ్యమ్మ,వట్టే ఎర్రయ్య, శశిరేఖ, పిట్టల రాణి, జయమ్మ, ఎల్లమ్మ, నాయకులు మల్లయ్య, బుద్ధ సంతోష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు నిడమనూరు ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలి:నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

నిడమానూరు,ఆగస్టు 24(ప్రజాజ్యోతి):నిడమనూరు మండలకేంద్రంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడమనూరు మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ భవనం శిధిలావస్థకు చేరడంతో మండల పరిషత్ కాంప్లెక్స్ భవనం (పాత కోర్టు) లోకి భవనం ఖాళీగా ఉండడంతో ఈ భవనంలోకి పోలీస్ స్టేషన్ ను మార్చాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో వెంటనే సోమవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించనున్నట్లు నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం తెలిపారు.అనంతరం నిడమనూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా 1200రేషన్ కార్డుల పత్రాలను లబ్ధిదారులకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హాలియా సీఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ నిడమనూరు పోలీస్ స్టేషన్ భవనం శిధిలావస్థకు చేరడంతో మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలో వారం రోజుల్లోగా పోలీస్ స్టేషన్ మౌలిక సదుపాయాల్లో భాగంగా సిసి పనులు, రంగులు, సీసీ కెమెరాలు, అంతర్గత పనులు పూర్తి స్థాయిలో అమలు కావడంతో పరిశీలించినట్లు హాలియా సీఐ సతీష్ రెడ్డి తెలిపారు.అదేవిధంగా నూతనస్టేషన్ భవనాన్ని పరిశీలించి ఎస్సై ఉప్పు సురేష్ సిబ్బందికి పలు సూచనలు పాటించాలన్నారు.వారి వెంట నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎస్ ఐ సురేష్ లు, తదితరులు పాల్గొన్నారు.



# మోతె లో హీరో హెూండా బైక్ షోరూం ప్రారంభం

**మోతె ఆగస్టు24( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలో హుస్సేనాబాద్ గ్రామానికి చెందిన రెబ్బ రోహిత్ ప్రారంభించిన హీరో హెూండా బైక్ షోరూం ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరంగల్ లో కగారకు వ్యతిరేకంగా జరిగే సదస్సును కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

వరంగల్ లో ఆదివాసీల హక్కుల వేదిక,ప్రజా సంఘాల వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సదస్సుని నిర్వహించ తలపెట్టిన సభను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు రద్దు చేయడం అప్రజా స్వామీకమని ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్.భద్రయ్య,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మా %శీ%దారి డేవిడ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ లో జరిగే సభకు అనుమతులు రద్దు చేయడానికి వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆపరేషన్ కగార్ పేరుతో మద్య భారతదేశంలో జరుగుతున్న హింస దౌర్జన్యాలు ఎన్కౌంటర్లు నిలుపుదల చేయాలని శాంతియుత వాతావరణాన్ని కల్పించాలని భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హక్కుల్ని కాపాడాలని నక్సలైట్ తో శాంతి చర్చలు జరిపి హింసను నివారించాలని తదితర డిమాండ్లతో రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యతంగా జరిగే హాల్ సదస్సును కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల ద్వారా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ తన వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసుకుంటుంది అధికారంలో ఉంటే ఒక తీరు అధికారంలో లేకపోతే మరొక తీరుగా తన పాలన ఉందన్నారు. పైకి మాత్రం ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తున్నట్టు నటిస్తూ తమ పార్టీ అధికారంలో ఉన్న దగ్గర వేరే రకంగా వ్యవహరిస్తూ రెండు నాలుకల ధోరణి అనుసరిస్తూ ప్రజలను మోసం చేస్తుంది తెలంగాణ రాష్ట్ర లో అధికారంలోకి వస్తే బూటకపు ఎన్కౌంటర్ ఉండవని ఎన్నికల ముందు చెప్పారు 21 నెలల కాంగ్రెస్ పాలనలో ఎక్కడ అటువంటి ఆనవాళ్లు కనిపించట్లేదు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రాన్ని నిర్బంధ శిబిరం గా మార్చేందుకు తీవ్ర ప్రయత్నం జరుగుతున్నాయి ఎన్కౌంటర్లు కూడా యదేచ్ఛగా జరిగిపోతున్నాయి ఇప్పటికైనా కాంగ్రెస్ కపట నీతిని మానుకోవాలి, నిన్నటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా పౌర హక్కుల సంఘాల నాయకులని వివిధ సంఘాలకు చెందిన నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించింది తక్షణమే వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని ఖండిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక చర్యలను రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకుడు నారబోయిన వెంకట యాదవ్, నల్లెడ మాధవరెడ్డి, రేపాక లింగయ్య, బుద్ధ సత్యనారాయణ, చామకూరి నరసయ్య, గంట నాగయ్య,పిడమర్తి భరత్,దేశోజు మధు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ లో పర్యటించనున్న జెలెన్ స్కీ

**కీవ్ పర్యటనలో జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించిన మోదీ**

**ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా టూర్**

**ఈ ఏడాది చివరిలో రష్యా ప్రెసిడెంట్ పుతిన్ కూడా భారత్ కు రాక**

హైద్రాబాద్

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ త్వరలో భారత్ లో పర్యటించనున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగు పర్చుకోవడమే ఈ పర్యటన ఉద్దేశమని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్ చుక్ తెలిపారు. జెలెన్ స్కీ పర్యటనకు సంబంధించి తేదీలను ఖరారు చేయడంపై కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతేడాది ఆగస్టులో కీవ్ ను సందర్శించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించారు. ఉక్రెయిన్‌లో శాంతి కోసం ప్రధాని మోదీ ఒత్తిడి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి కోసం వాదిస్తూ "ఇది యుద్ధ యుగం కాదు" అని నొక్కి చెప్పారు. పుతిన్, జెలెన్ స్కీలతో టెలిఫోన్ సంభాషణలు జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని వెల్లడించారు. మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఈ ఏడాది చివరలో భారత్ కు రానున్నారు.

# బీహార్‌లో రాహుల్-తేజస్వి బైక్ యాత్ర..

**వీళ్లు యువరాజులంటూ బీజేపీ ఎద్దేవా**

**బీహార్‌లో కొనసాగుతున్న రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్‌ల 'ఓటర్ అధికార్ యాత్ర'**

**అరరియా జిల్లాలో బుల్లెట్ బైక్‌పై చక్కర్లు కొట్టిన ఇరువురు నేతలు**

**తమ్ముడు తేజస్వి, రాహుల్‌పై ఆర్జేడీ నేత తేజ్ ప్రతాప్ యాదవ్ సంచలన విమర్శలు**

**వీళ్లు ఏసీ కార్లలో తిరిగే నేతలంటూ, ప్రజలకు దూరంగా ఉన్నారంటూ వ్యాఖ్య**

**యువరాజులు రాష్ట్రంలో తిరుగుతున్నారంటూ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి ఎద్దేవా**

**బీజేపీ ఓట్లు దొంగిలించే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపణ**

హైద్రాబాద్

బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర' ఉత్సాహంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ప్రారంభించిన ఈ యాత్రలో భాగంగా ఆదివారం ఇరువురు నేతలు అరరియా జిల్లాలో బుల్లెట్ బైక్‌పై ప్రయాణించి అందరి దృష్టిని ఆకర్షించారు. రాహుల్, తేజస్వి బైక్‌పై వెళ్తుండగా ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి వారికి అభివాదం చేశారు.ఈ నెల 17న ససారంలో ప్రారంభమైన ఈ 16 రోజుల యాత్ర మొత్తం 1,300 కిలోమీటర్ల మేర 20కి పైగా జిల్లాల గుండా సాగనుంది. సెప్టెంబర్ 1న పాట్నాలో భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగియనుంది. యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్.. ఇండియా కూటమిలోని ఇతర నేతలతో కలిసి అరరియాలో మీడియా సమావేశంలో మాట్లాడనున్నారు.ఈ యాత్రపై సొంత సోదరుడి నుంచే తీవ్ర విమర్శలు రావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. తేజస్వి యాదవ్ సోదరుడు, ఆర్జేడీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యే తేజ్ ప్రతాప్ యాదవ్ వారిద్దరిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రాహుల్, తేజస్వి ఏసీ కార్లలో తిరుగుతున్నారు. కనీసం ప్రజలతో కరచాలనం కూడా చేయడం లేదు. తాము సామాన్యులమని చెప్పుకుంటూ సామాన్య ప్రజలకు దూరంగా ఉంటున్నారు. మేము హెలికాప్టర్లలో తిరిగేవాళ్లం కాదు, క్షేత్రస్థాయి నాయకులం" అని ఆయన విమర్శించారు. మరోవైపు, బీహార్ డిప్యూటీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత సమ్రాట్ చౌదరి కూడా ఈ యాత్రను ఎద్దేవా చేశారు. "రాష్ట్రంలో కొంతమంది యువరాజులు తిరుగుతున్నారు. ఒకరి తండ్రి 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా, తల్లి కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు" అంటూ వారసత్వ రాజకీయాలపై విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ యాత్రను లాలూ ప్రసాద్ యాదవ్ స్వయంగా జెండా ఊపి ప్రారంభించడాన్ని ఆయన గుర్తుచేశారు. అం తకుముందు శనివారం కతిహార్ జిల్లాలో జరిగిన సభలో మాట్లాడిన రాహుల్ గాంధీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ పేదలకు అవకాశాల ద్వారాలు మూసివేసిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్‌లో బీజేపీకి అనుకూలంగా ఓట్లు దొంగిలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో వారిలో భయం మొదలైంది: కేటీఆర్

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్

20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య

కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు

కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్

నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు.